# వర్కింగ్ జర్నలిస్ట్
## సమాచార స్రవంతి

సంపుటి: 13 | సంచిక: 4 | ఏప్రిల్ 2024 | వెల: రూ. 5/-




మార్చి 11న జర్నలిస్టుల సమస్యలపై సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కస్తూరికి వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

## న్యూఢిల్లీలో మీడియాపై పోలీసుల దౌర్జన్యం





విశాఖపట్నంలో జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశాన్ని ప్రారంభిస్తున్న ఎ.యు. విసి ప్రసాదరెడ్డి



విజయవాడలో




విశాఖపట్నంలో



కాకినాడలో



కర్నూలులో



విజయనగరంలో



తెనాలిలో

ఎపిడబ్ల్యుజెఎఫ్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జిల్లా కలెక్టర్లకు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రాలు అందజేస్తున్న ఫెడరేషన్ జిల్లా శాఖల ప్రతినిధులు



విశాఖపట్నం ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రవిశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాదరెడ్డితో ఫెడరేషన్ ప్రతినిధులు

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 13 ఏప్రిల్ 2024 సంచిక: 4**


## లోపలి పేజీల్లో...


మీడియాపై మితవాద జేవియర్ ఉక్కుపాదం ............. 4
ఫెడరేషన్ మార్చి 11 ఆందోళన ............. 5
న్యూఢిల్లీలో మీడియాపై పోలీసుల దాడి ............. 7
జైలులో స్వతంత్ర మీడియా బంధీ ............. 8
పిఐబి నిజనిర్ధారణ కమిటీపై సుప్రీం స్టే ............ 9
విశాఖలో ఘనంగా ఉగాది సంబరాలు ............. 11
బనగానపల్లెలో సభ్యత్వ నమోదు ప్రారంభం ............. 12
ఎపిడబ్ల్యుజెఎఫ్‌ను బలోపేతం చేయాలి ............. 13
ఆంధ్రప్రభ విలేకరిపై దాడి ............. 14
చిన్న తప్పుల చిక్కులు ............. 15
ఎన్నికల వేళ ఏపిలో 100 కోట్లు స్వాధీనం ....... 17
మార్చి 11న రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల ఆందోళన ....... 19



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

జి.ఆంజనేయులు
ఎస్.వెంకట్రావు
వి.నవీన్‌రాజ్
ఎమ్. శ్రీనివాస్
బి.ఎన్.ప్రసాదరావు
వి.గోపి
వి.రామారావు
ఆర్.రామాంజనేయులు
బి. ఈశ్వరరావు
కె.వేణుగోపాలరావు
టి.మద్దులేటి
వి.భక్తవత్సలం
ఒ.శాంతి
ఎస్.మురళీశంకర్
కె.ఎస్.శంకరరావు
జి. శీనుబాబు
డి.మధుసూదనరావు

డిజైనర్:



**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P.
Ph:040-27671067

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# రాజ్యాంగ పరిరక్షణ మన బాధ్యత

2024 సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈ ఎన్నికలతో పాటుగా ఆంధ్రప్రదేశ్, మరికొన్ని రాష్ట్రాలకు శాసనసభ ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఎన్నికల వేళ మీడియా పనితీరు ఎలా ఉండాలనే అంశంపై ఇప్పటికే భారత ఎన్నికల ప్రధానాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. వాటికితోడు మనం ఏర్పాటుచేసుకున్న నియమనిబంధనలు ఉన్నాయి. నిజానికి వీటన్నింటినీ పాటించే పరిస్థితిలో ఇప్పటి మీడియా ఉన్నదా? అలా ఉండేందుకు వీలైన పరిస్థితుల్ని యుద్ధరంగంలో నిలిచి గెలుపు కోసం అర్రులు చాస్తున్న రాజకీయ పార్టీలు తోడ్పడుతున్నాయా? అనేది మన ముందున్న ప్రశ్న. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఉన్న మనం ఆ ప్రజాస్వామ్య విలువల్ని కాపాడే ప్రయత్నంలో ఎంతవరకు సఫలీకృతులం కాబోతున్నామనేది ఈ క్లిష్ట సమయంలో మనం అనుసరించే నడవడికపై ఆధారపడి ఉంటుంది. నేతిబీరలో నెయ్యి చందంగానే అచ్చులో కనిపించే ఆదర్శాలు ఆచరణలో కొనసాగించడం అంత తేలికగా కనిపించడం లేదు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలి. అందుకు మీడియా దోహదపడాలి. పోటీపడే అభ్యర్థుల గుణగణాలు, వారు ప్రాతినిధ్యం వహించే రాజకీయ పార్టీల ఘనతల్ని యధాతథంగా చెప్పడమే మన పని. పార్టీలు, వ్యక్తులు పెట్టే ప్రలోభాలకు లొంగకుండా వాస్తవాలను చెప్పడమే మన వృత్తి. ఆ వృత్తి అలా కొనసాగించేందుకు అనువైన పరిస్థితులు మనకు కనిపిస్తున్నాయా అంటే ఖచ్చితంగా లేవని మాత్రం చెప్పగలం. దేశంలో ఉన్న మీడియా యాజమాన్యాలు దాదాపు 90 శాతం ఒకేవర్గం కొమ్ముకాసే పనిలో ఉన్నాయి. నోరులేనివారి భేరి కావలసిన మీడియా వారి ఊసు మరచిపోయింది. వృత్తి ప్రమాణాలు పెయిడ్ న్యూస్ విషకౌగిట చిక్కి విలవిల్లాడుతున్నాయి. విద్వేషపూరిత ప్రసంగాలకు ప్రాధాన్యం ఇవ్వరాదనే మాట గాలిలో కలిసిపోయింది. గాలిపుకార్లు, నిరాధార ఆరోపణలు,సొంత ప్రయోజనం కోసం సాగించే ప్రచారాలు నిరాఘాటంగా సాగించుకునేందుకు ఎన్నిరకాల దొడ్డిదారులున్నాయో వెతుక్కుంటున్నాం. వ్యవస్థను సజావుగా నడిపేందుకు బాధ్యత తీసుకోవాల్సిన రాజకీయ పక్షాలు వాటిని విధ్వంసం చేసేందుకు నడుం బిగించాయి. అందుకు మనకు సమకూరిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవోకగా వినియోగించుకుంటున్నాం. అధికారంలో ఉన్న పార్టీ మొదలు ప్రతిపక్షంలో ఉన్న పార్టీవరకు పార్టీ ఫిరాయింపుల నిరోధ చట్టాన్ని పాటించడం కన్నా దాన్ని ఉల్లంఘించేందుకు ఎన్ని దారులున్నాయో అన్నింటినీ వాడుతుంటే ప్రశ్నించాల్సిన మన గొంతుకలు మూగబోతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మనం ఘనంగా చెప్పుకుంటున్న రాజ్యాంగ స్ఫూర్తి మాటల్లో కూడా మిగలదు. రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరించాల్సిన బాధ్యతను స్వీకరించేందుకు సంసిద్ధం కావాలి. జర్నలిస్టుగా నిష్పాక్షికంగా కాదు, రాజ్యాంగ పక్షం వహించాలి. ఎన్నికల పోరులో రాజకీయ పక్షాలు ఎలాంటి ఆట ఆడినా అది వారి ఆట. ఆ ఆటలోని లోపాల్ని, మోసాల్ని, కపటాన్ని ఎత్తిచూపే కనీస కర్తవ్యం నిర్వర్తించడం రాజ్యాంగ పరిరక్షణకు మనం చేయగల గొప్పపని. ఆ కర్తవ్యం నిర్వర్తించే ప్రయత్నం చేద్దాం.




# మీడియాపై మితవాద జేవియర్ ఉక్కుపాదం

ప్రభుత్వాల ఏర్పాటు వ్యవస్థను కాపాడేందుకు, నియమిత పద్ధతి ప్రకారం నడిచేందుకు. కానీ పరిస్థితులు పూర్తిగా మారిపోతున్నాయి. ప్రభుత్వాలే వ్యవస్థలను కూల్చేస్తున్నాయి. అధికారంలో ఉన్నవారు తమ పబ్బం గడుపుకునేందుకు, తమకు అనుకూలమైన రీతిలో పరిపాలన సాగించేందుకు మార్గాలు వెతుక్కుంటున్నారే తప్ప సజావుగా నడిపేందుకు ఎంతమాత్రం ప్రయత్నించడం లేదు. అందుకు పెద్ద ఉదాహరణ అర్జెంటీనాలోని ప్రభుత్వ వైఖరి తెలియజేస్తోంది. అర్జెంటీనాలో ఉన్న ఏకైక జాతీయ మీడియా సంస్థను మూసివేయాలని అ ప్రభుత్వ అధినేత నిర్ణయించారు. అందుకు వారం రోజుల సమయం కూడా ఇచ్చారు. అర్జెంటీనాలోని ఏకైక జాతీయ మీడియా సంస్థ టి ఈ ఎల్ ఏ ఎం (తెలం)ను మితవాద అధ్యక్షులు జేవియర్ విలే మూసివేశారు. ఆ సంస్థ వెబ్‌సైట్‌ను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు నిలే ప్రభుత్వం ప్రకటించింది. దీంతో జర్నలిస్టులు, వర్కర్లను ఏడు రోజుల్లో విధుల నుంచి తొలగించారు. ఈ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు నిరసన ప్రదర్శన ప్రయత్నించగా భద్రతాబలకాలు అడ్డుకున్నాయి. దేశ రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లోని వార్తా సంస్థ భవనం ముందు

### వెల్లువెత్తిన కార్మికుల నిరసన

నిరసన ప్రదర్శనకు తెలం కార్మికులు పిలుపునిచ్చారు. వారికి మద్దతుగా వేలాదిమంది ప్రజలు అక్కడకు చేరుకున్నారు. అయితే కార్మికులను, మద్దతు దారులను మిలే ప్రభుత్వపు భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. భవనం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశాయి. అయినప్పటికీ కార్మికులు వెనుకకు జరగలేదు. అక్కడే తమ నిరసన వ్యక్తం చేశారు. మీడియా సంస్థ భవనాన్ని చుట్టూ ముట్టారు. అధ్యక్షుని చర్య భావ ప్రకటన స్వేచ్ఛపై దాడిగా కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 40 ఏళ్లలో ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛపై ప్రభుత్వం అత్యంత తీవ్రమైన దాడి చేసిందని కార్మికులు బహిరంగ ప్రకటనలో పేర్కొన్నారు. సమాఖ్య నిర్దిష్టమైన సమాచారం అందించే కీలకమైన వార్తా సంస్థపై విలే ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో తెలం వర్కర్లు తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ప్రముఖ జర్నలిస్టు మోరల్స్ పేర్కొన్నారు.

# ఫెడరేషన్ మార్చి 11 ఆందోళన

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మార్చి 11న ఆందోళన కార్యక్రమాలు జరిగాయి జిల్లా కలెక్టర్లకు పోలీసు అధికారులకు వినతి పత్రాలు సమర్పించి సమస్యల గురించి వివరించారు. రాష్ట్ర కేంద్రం విజయవాడలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కస్తూరికి ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం అధ్యక్షుడు ఎస్ వెంకట్రావు ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు నాయకత్వంలో వినతిపత్రం సమర్పించారు.

**విజయవాడలో**



ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు కే కలిమిశ్రీ ఎంబీ నాథన్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావును, పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నున్న సొసైటీలలో జర్నలిస్టులకు కేటాయించాల్సిన భూమి వ్యవహారాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారు కలెక్టర్‌ను కోరారు. దానిపై ఆయన తక్షణమే స్పందించడమే కాక ఆ ఫైల్ ఎక్కడుందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. డిఆర్‌వోను ఈ విషయమై వివరణ కోరారు. జర్నలిస్టు సంఘ ప్రతినిధులు కూడా తమ ఫైలు విషయంలో మరికొంత చొరవతో పనిచేస్తే మంచి ఫలితం ఉంటుందని సూచించారు.

**విశాఖపట్నంలో**



విశాఖపట్నం జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపుమేరకు మార్చి 11న జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఫెడరేషన్ ప్రతినిధి వర్గంలో జిల్లా అధ్యక్షులు నారాయణ ఈరోతి ఈశ్వరరావు జి శ్రీనివాసరావు శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

**అనకాపల్లిలో**

అనకాపల్లి జిల్లాలో ప్రదర్శన ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు పోలీస్ అధికారులకు వినతి పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్, నాయుడు దితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇంటిస్థలాల వ్యవహారంలో జిల్లా యంత్రాంగం మరింత చొరవ చూపాలని కోరారు.

**కాకినాడలో**



కాకినాడ జిల్లాలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధి వర్గం జిల్లా కలెక్టర్ ను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి తక్షణమే ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం చేయాలని దాడుల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్, కార్యదర్శి ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఏలూరులో**



ఫెడరేషన్ పిలుపుమేరకు ఏలూరులో జిల్లా కలెక్టర్ను పోలీస్ అధికారులను కలిసి సమస్యలపై వివరించి వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ సదరేషన్ ప్రతినిధి వర్గం వినతి పత్రాన్ని సమర్పించింది ఈ ప్రతినిధి వర్గంలో సీనియర్ జర్నలిస్టు బాలశౌరి, జిల్లా అధ్యక్షులు జబీర్ కార్యదర్శి హరీష్ ఉపాధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరిలో

ఫెడరేషన్ పిలుపుమేరకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో మార్చి 11న ఆందోళన కార్యక్రమం జరిగింది. రాష్ట్ర నాయకులు గుండా రామకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో భీమవరం జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాలో

కృష్ణాజిల్లాలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు పాలుపంచుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించిన వారిలో జిల్లా కార్యదర్శి వై శ్రీనివాస్ రాంబాబు తదితరులు ఉన్నారు.

## గుంటూరు జిల్లాలో



గుంటూరు జిల్లా తెనాలి లో ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం మార్చి 11న జరిగింది జర్నలిస్టుల సమస్యల గురించి స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు. పోలీసు అధికారులను కలిసి మెమోరాండం అందజేశారు. రత్నాకర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ కమిటీలోని సభ్యులందరూ పాల్గొన్నారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంలో ఇప్పటివరకు జరిగిన పురోగతిని గురించి వివరించారు. అనంతరం ఈ ప్రతినిధివర్గం పోలీసు ఉన్నతాధికారులను కలిసి జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో దాడుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, జిల్లాస్థాయిలో ఉన్నతస్థాయి పోలీసు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని కోరాలి.

## ఒంగోలులో



ప్రకాశం జిల్లాలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం జరిగింది. వివిధ ప్రాంతాలనుంచి జర్నలిస్టులు హాజరై కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి నాగేశ్వరరావు, బ్రహ్మ నాయకత్వంలో కార్యక్రమం జరిగింది.

నెల్లూరులో నెల్లూరులో ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణ సుధాకర్ల నేతృత్వంలో జిల్లా అధికారులకు వినతి పత్రాలను అందజేశారు.

## నంద్యాలలో

నంద్యాల జిల్లాలో జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ నాయకత్వంలో ఫెడరేషన్ ఆందోళన కార్యక్రమం నిర్వహించి అధికారులకు వినతి పత్రాలను అందజేశారు.

## కర్నూలు జిల్లాలో



కర్నూలులో ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ నాగేంద్ర నేతృత్వంలో మార్చి 11న ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరుకు, పోలీసు ఉన్నతాధికారులకు వినతి పత్రాలను అందజేసి జర్నలిస్టుల సమస్యల గురించి వివరించారు. జిల్లా కలెక్టర్ అప్పటికే ఇంటిస్థలాల విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు.



# న్యూఢిల్లీలో మీడియాపై పోలీసుల దాడి

లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్) మార్చి 21వ తేదీన అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఆమ్‌ఆద్మీ పార్టీ కార్యకర్తలు, నేతలు గత ఆరు రోజులుగా నిరసన చేస్తున్నారు. అరెస్టయిన కేజ్రీవాల్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆప్ కార్యకర్తలు, నేతలు ఢిల్లీ వీధుల్లో ఆందోళనలు చేశారు. ప్రధాని నివాసం వద్ద ఘెరావ్‌కు యత్నించారు. ఈ ఆందోళనలకు సంబంధించిన న్యూస్‌ని కవర్ చేయడానికి వచ్చిన జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు విరుచుకుపడ్డారు. ఫొటోలను తీసేందుకు యత్నించిన ఇద్దరు ప్రముఖ న్యూస్ ఛానెళ్లకు చెందిన ఫొటో జర్నలిస్టులపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారు. కొందరు పోలీస్ అధికారులు ఇండియా టు డే గ్రూప్‌కు చెందిన అరుణ్ ఠాకూర్ అనే సీనియర్ ఫొటో జర్నలిస్టు గొంతు పట్టుకున్నారు. హిందుస్తాన్ టైమ్స్‌కు చెందిన మరో ఫొటో జర్నలిస్టు సల్మాన్ అలీ మోచేతిని విరగ్గొట్టారు. ఫొటో జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసుల దాడిని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె), పిసిఐ (ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా) తీవ్రంగా ఖండించాయి. 'రాజకీయ నిరసనలను కవర్ చేయడం రిపోర్టర్లు, ఫొటో జర్నలిస్టుల విధి. వారి విధులను నిర్వర్తించకుండా పోలీసులు అడ్డుకున్నారు. వారిపై దాడికి పాల్పడినట్లు ఫొటోల్లో స్పష్టంగా కనిపిస్తుంది. జర్నలిస్టులపై, ఫొటో జర్నలిస్టులపై ఏ రూపంలోనైనా దాడి చేయడం ఆమోదయోగ్యం కాదు.' ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ ప్రకటనలో వెల్లడించింది.

పత్రికా స్వేచ్ఛ జర్నలిస్టుల ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు పలు మార్లు స్పష్టం చేసింది. తాజాగా ఈ ఏడాది మార్చి 12 ఎఎస్ ఓకా, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ కూడా మరోసారి వెల్లడించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఎ) ప్రకారం పౌరులందరికీ వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, దానిపై పోలీసులు నియంత్రణ ఎంతవరకు ఉండాలో పోలీసు యంత్రాంగానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు బెంచ్ పేర్కొంది. సుప్రీంకోర్టు హెచ్చరికల్ని కూడా ఈసందర్భంగా గుర్తుచేయాల్సి వచ్చిందని పిసిఐ ప్రకటనలో పేర్కొంది. అలాగే బాధిత ఫొటో జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూడాలని, ఢిల్లీ పోలీసుల వైఖరిపై రిటైర్డ్ జడ్జి చేత ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా డిమాండ్ చేసింది.

# జైలులో స్వతంత్ర మీడియా బందీ

దేశంలో న్యాయం ఎండమావిగా మారింది. స్వతంత్ర మీడియా తీవ్రమైన వేధింపులు వత్తిళ్లను ఎదుర్కొంటుంది. ఆర్థికపరమైన అపరోదాలు, దొడ్డిదారిలో స్వాధీనాలు, పత్రికాధిపతులను ఏకంగా జైల్లో పెట్టడం వంటి చర్యలు స్వతంత్ర మీడియా ఉనికిని ప్రశ్నార్థకం చేస్తుంది. ప్రఖ్యాత స్వతంత్ర న్యూస్ పోర్టల్ న్యూస్ క్లిక్ సంపాదకులు ప్రబీర్ పురకాయస్థను జైలుకు పంపిన ఉదంతం భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ ఎంతటి ప్రమాదంలో ఉందో తెలియజేస్తోంది. అక్టోబర్ నుంచి తీవ్రవాద అభియోగాలపై ఆయనను జైల్లో ఉంచారు. ఈ విషయంలో న్యాయవ్యవస్థ మౌనం ప్రమాదకరం. న్యాయవ్యవస్థ సమగ్రతను ఇది ప్రశ్నార్థకం చేస్తుంది. మార్చి 26న దాదాపు 600 మంది సీనియర్ న్యాయవాదులు భారత ప్రధాన న్యాయమూర్తికి ఓ బహిరంగ లేఖ రాశారు. ఫిబ్రవరిలో క్యాంపెయిన్ ఫర్ జ్యుడీషియల్ అకౌంటబిలిటీ అండ్ రిఫార్మ్ సంస్థ నిర్వహించిన మూడు రోజుల సదస్సులో వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరిస్తూ వారు ఈ లేఖ రాశారు. న్యాయపాలన. నిర్వహణ, పౌర స్వేచ్ఛ, రాజకీయ హక్కులతో కూడిన కేసుల్లో సుప్రీంకోర్టు ధోరణి అనే అంశంపై ఈ సదస్సు జరిగింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు నుంచి సీనియర్, యువ న్యాయవాదులు పలువురు ఈ సెమినార్లో ప్రసంగించారు. ఇటీవల కాలంలో వ్యక్తులను ఏకపక్షంగా అరెస్టు చేయడం, నిర్బంధించటం ఎక్కువైపోయిందని దేశవ్యాప్తంగా ఈ ధోరణి కొనసాగుతుందని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పైగా బెయిల్ ఇచ్చేందుకు దీర్ఘకాలంగా అమల్లో ఉన్న నియమ నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నారన్నారు. న్యూస్ క్లిక్ పై దాఖలైన కేసే దీనికి తిరుగులేని ఉదాహరణ అనే వారు పేర్కొన్నారు. పేదలకు అణిచివేతకు గురైన లేదా దోపిడీకి గురయ్యే వర్గాలకు న్యాయం జరిగే పరిస్థితులు లేవు. ప్రజా ప్రయోజనకర వ్యాఖ్యలను న్యాయమూర్తులు ప్రోత్సహించిన రోజుల్లో వారి గొంతులు వినిపించినప్పటికీ ఒక కట్టు బానిసకు గరిష్టంగా లభించేది స్వేచ్ఛ మాత్రమే. అంతేకానీ ప్రత్యామ్నాయ ఉపాధి కాదు. వేతనాలు కాదు. అటువంటప్పుడు అది ఖచ్చితంగా న్యాయం జరిగినట్లు కాదు. మహిళా పోలీసుల నిర్వహించే పోలీస్ స్టేషన్లు ఉన్నా అక్కడ న్యాయం జరగడం లేదు. మతపరమైన, భాషాపరమైన లేదా జాతి పరమైన మైనారిటీలు భారతదేశ భారతదేశంలో రాను రానూ ఏకాకులుగా మిగిలిపోతున్నారు. ఉదార ప్రజాస్వామ్య వ్యవస్థలో క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ తీరుతెన్నులు ఇలా ఉన్నాయి. న్యూస్ క్లిక్ దాని వ్యవస్థాపకుడు కేసు విషయానికి వస్తే ఎవరో వేసిన నిందలకు ఒకరోజు ఉదయమే ఆయనను

## దేశంలో ఎండమావిగా మారిన న్యాయం

అరెస్ట్ చేశారు. 2021 ఫిబ్రవరిలో ఒకరోజు ఎనిమిది మంది వ్యక్తులు పురకాయస్థ ఇంటికి వచ్చి 113 గంటలపాటు ఇంట్లోనే ఉండి ప్రతి మూలా వెతికారు. వారేమనుకున్నారో అవైతే కనపడలేదు. కానీ చిట్టచివరకు లాప్‌టాప్ ఏవో కొన్ని ఫైల్స్ తీసుకెళ్లారు. వారికేమి దొరక్కపోయేసరికి ఆ ఫ్లాట్‌ను జప్తు చేశారు. పురాకాయస్థను ఆ ఇంట్లో ఉంచేందుకు అనుమతించారు. న్యూస్ క్లిప్‌పై దర్యాప్తులో ఐదు సంస్థలు పాల్గొన్నాయి. 2020 ఆగస్టులో న్యూస్ పోర్టల్‌పై ఆర్థిక నేరాల విభాగం కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆర్‌బిఐ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వ్యవహారంలో న్యూస్ క్లిక్‌కు క్లీన్‌చిట్ ఇచ్చింది. అయినా ఈ డి మళ్ళీ న్యూస్ క్లిక్‌పై ఎక్కువ దాడులు చేసింది. మరో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2021 సెప్టెంబర్‌లో ఆదాయపన్ను శాఖ అధికారులు దాడి చేశారు. తిరిగి 2023 అక్టోబర్ మూడున స్పెషల్ సెల్‌కు చెందిన 500 మంది సిబ్బంది న్యూస్ క్లిక్ లో పనిచేస్తున్న దాదాపు 90 మంది జర్నలిస్టులపై దాడి చేశారు. వారి నుంచి 250కి పైగా ఎలక్ట్రానిక్ పరికరాలను, ఫోన్లను, హార్డ్ డిస్కులను, లాప్‌టాప్‌లను పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. ఆ నెలలోనే చివర్లో సిబిఐ న్యూస్ క్లిక్ కార్యాలయం పై మరోసారి దాడి జరిగింది. తొలిరోజు నుంచి ఈ న్యూస్‌క్లిక్ ఈ దాడులు, కేసుల వ్యవహారాన్ని వ్యతిరేకిస్తూనే ఉంది. న్యూస్‌క్లిక్ కార్యాలయాలు అందులో పనిచేసే వారి నివాసాలు, ఆఫీసులపై దాడి చేసినా, అన్ని ఫైళ్ళు ఖాతాలు అందుబాటులోకి తెచ్చుకున్నా గత రెండేళ్ల నుంచి న్యూస్‌క్కిక్‌పై ఒక్క ఫిర్యాదును ఇవ్వలేక పోవడాన్ని న్యూస్ క్లిక్ ప్రశ్నిస్తోంది. ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం ఇంతవరకు చార్జ్‌షీట్‌ను దాఖలు చేయలేకపోయింది. ఆదాయ పన్ను శాఖ తన చర్యలను కోర్టులో సమర్థించుకోలేకపోయింది. నిజానికి ప్రభుత్వం వద్ద ఎలాంటి స్పష్టమైన ఆరోపణలు, అభియోగాలు లేవు. అయినా సిబిఐ మరోసారి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చూస్తుంటే స్వతంత్ర మీడియా సంస్థగా న్యూస్ క్లిక్‌ను పనిచేయని ఇవ్వకుండా వేధించడమే వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఏదేమైనా భారత ప్రజాస్వామ్యాన్ని అందులో అంతర్భాగంగా ఉన్న క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను పరిరక్షించాలి అనుకునే మనలాంటి వారందరికీ న్యూస్ క్లిప్ కేసు చాలా ముఖ్యమైనది. ఈ కేసులో ప్రబీర్ పురకాయస్థకు, న్యూస్‌క్లిక్‌కు న్యాయం చేకూరేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

# పిఐబి నిజనిర్ధారణపై సుప్రీంకోర్టు స్టే

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో నిజనిర్ధారణ విభాగాన్ని ఏర్పాటు చేస్తూ కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు నిలిపివేసింది. సోషల్ మీడియాలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి తప్పుడు వార్తల వ్యాప్తిని అరికట్టే పేరుతో ఐటీ సవరణ చట్టం నిబంధనల కింద ఈ విభాగాన్ని ఏర్పాటు చేస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. సదరు నిజ నిర్ధారణ విభాగం ఏర్పాటు కాకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా, డీటెయిల్స్ అఫ్ ఇండియా ఇండియన్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఇంతకుముందే బాంబే హైకోర్టులో పిటిషన్ వేశాయి. దీనికి హైకోర్టు మార్చి 11న నిరాకరించింది. ఈ నేపథ్యంలో కేంద్రం నోటిఫికేషన్ జారీ చేయడంతో పిటీషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపి కేంద్రం నోటిఫికేషన్ పై స్టే విధించింది. విచారణ సందర్భంగా ఈ అంశం రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ఏ కీలకమైన భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు సంబంధించినదని గుర్తు చేసింది. ఈ కేసులో తురితీర్పును ఇచ్చేవరకు స్టే అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. ఐటీ చట్టానికి సవరణలు గత ఏడాది ఏప్రిల్‌లో కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖ నిబంధనలు 2021 చట్టానికి సవరణలు చేస్తూ కొత్త నిబంధనలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన తప్పుడు నకిలీ వార్తలను గుర్తించి ఆయా సోషల్ మీడియా వేదికలను హెచ్చరించడానికి వీలుగా ఒక నిజనిర్ధారణ విభాగాన్ని ఏర్పాటు చేస్తామని ఈ నిబంధనలో పేర్కొంది. సదరు విభాగం ఫేక్ న్యూస్‌గా గుర్తించిన వాటిని సోషల్ మీడియా వేదికలు తొలగించాల్సి ఉంటుంది. లేకపోతే వాటికి ప్రస్తుతం ఉన్న న్యాయపరమైన రక్షణను వదులుకోవాల్సి ఉంటుంది. అంటే ఆయా వార్తలకు సంబంధించి కోర్టుల్లో దాఖలయ్యే కేసులు ప్రభుత్వం తీసుకునే చర్యలను ఆయ వేదికలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర నిబంధనలో తెలిపింది. ఇది దేశంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛను హరిస్తుందని ప్రభుత్వ పనితీరుపై విమర్శలను ఫేక్ న్యూస్ పేరుతో అణిచివేయడానికి ఈ ఆస్కారం కల్పిస్తుందని అప్పట్లో పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.




# దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఈసీ కీలక ఆదేశాలు

రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాకిచ్చింది. ప్రచార ప్రకటనల పోస్టర్లు నిబంధనలకు అనుగుణంగా ఉండాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ డైరెక్టర్ అనుజ్ చందక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చులను అంచనా వేయడానికి పోస్టర్లపై ప్రచురణకర్త పేరును తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, బోర్డులపై పబ్లిషర్ పేరు లేకుండా కొన్నిసార్లు పెడుతున్నారు. దీంతో ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్స్, హోర్డింగ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఈసీ ఆదేశించింది. ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్ బీర్ సింగ్ సంధు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనూజ్ చందక్ తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించకుంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ కర్నూలు కన్వీనింగ్ కమిటీ సమావేశం





ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సమావేశం సి.క్యాంపు లోని లలిత కళా సమితిలో నగర అధ్యక్షుడు బి.శివకుమార్ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు, రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ నాగేంద్ర, ఆదోని అధ్యక్షుడు బసవరాజు, కార్యదర్శి మునెప్ప, పురుషోత్తం,ఎమ్మిగనూరు కమిటీ గౌరవాధ్యక్షులు దేవేంద్ర మూర్తి, పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి సుజాత, ఓర్వకల్ మండల అధ్యక్షుడు గోపాల్, పత్తికొండ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు కార్యదర్శి నాగలింగం, అధ్యక్షుడు చిన్నారెడ్డి, కోడుమూరు నియోజకవర్గ నాయకుడు వెంకట్, ఆలూరు నియోజకవర్గ కార్యదర్శి కృష్ణ, కర్నూలు నగర సహాయ కార్యదర్శి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**మీడియా పై దాడులు అరికట్టాలని ధర్నా.**

రాష్ట్రంలో దేశంలో రోజు రోజు కు మీడియా పై దాడులు పెరుగుతున్నాయని రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు అన్నారు. మీడియాకు సంకెళ్లు వేస్తున్నారని వాస్తవాలు రాస్తే జర్నలిస్టులపై, వాటి కార్యాలయాలపై దాడులు చేస్తున్నారని ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. ఈ దాడులకు నిరసనగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ నాగేంద్ర, ఆదోని అధ్యక్షుడు బసవరాజు, కార్యదర్శి మునెప్ప, పురుషోత్తం, ఎమ్మిగనూరు కమిటీ గౌరవాధ్యక్షులు దేవేంద్ర మూర్తి, పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి సుజాత, ఓర్వకల్ మండల అధ్యక్షుడు గోపాల్, పత్తికొండ నియోజకవర్గ గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు కార్యదర్శి నాగలింగం, అధ్యక్షుడు చిన్నారెడ్డి, కోడుమూరు నియోజకవర్గ నాయకుడు వెంకట్,ఆలూరు నియోజకవర్గ కార్యదర్శి కృష్ణ, కర్నూలు జిల్లా నాయకులు చంద్ర మోహన్ కర్నూలు నగర సహాయ కార్యదర్శి సునీల్ కుమార్,ఉ పాధ్యక్షుడు విద్య సాగర్ ,తదితరులు పాల్గొన్నారు.





# విశాఖలో ఘనంగా ఉగాది సంబరాలు

శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది తెలుగు ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని వీఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్‌లు సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని రైల్వే న్యూకాలనీ వద్దనున్న షింకా గ్రాండ్ హొటల్లో జర్నలిస్టుల ఉగాది సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ఉగాది సంబరాల్లో చందమౌళి మాట్లాడుతూ రానున్న ఉగాది పండుగ మన తెలుగు ప్రజలందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలన్నారు. పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు అంతా ఒకే చోట కలిసి ఉగాది సంబరాలు జరుపుకోవడం ఆనంద దాయకమన్నారు. పాత్రికేయ వృత్తిలో ఉన్న ఒత్తిడులను అధిగమించేందుకు ఇటువంటి సంబరాలు చాలా ఉపయోగ పడతాయన్నారు. పంచాంగ శ్రవణం చేసిన పురోహితులు శర్మ తమ పంచాంగ శ్రవణంలో ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పంటలు బాగా పండి రాష్ట్రం, దేశం సస్యశ్యామలంగా ఉంటుందని జోస్యం చెప్పారు. 12 రాశులకు సంబంధించిన రాశి ఫలాలు, ఆదాయ-వ్యయాలు, రాజపూజ్య-అవమానాలను వివరించారు. పల్సర్ బైక్ ఝూన్సీ, ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ రమేష్ తమ నృత్య ప్రదర్శనలతోను జబర్దస్త్ హాస్య నటుడు రాపెటి అప్పారావు తన హాస్య స్కిట్లతో ఆహూతులను అలరించారు. మౌనిక ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం జర్నలిస్టుల కుటుంబాల్లోని మహిళలకు చీరలు, పంచాంగాలు పంపిణీ చేశారు.. గౌరవ అతిధులు గా మట్టపల్లి హనుమంతరావు, జర్నలిస్టులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఆధ్యక్షత వహించి మాట్లాడుతూ సమాజం కోసం శ్రమించే జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఎప్పుడు సంతోషమయమైన జీవితం గడపాలన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ అర్బన్ అధ్యక్షులు పి.నారాయణ్ మాట్లాడుతూ అందరి సహకారంతో తాము అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుకల్లో జాతీయ కార్య వర్గ సభ్యులు జి. శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అర్బన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి. రవి కుమార్, ఏ.సాంబశివరావు, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్, కోశాధికారి బి. సీతారామమూర్తి,. సీనియర్ జర్నలిస్టులు పద్మనాభం నాయుడు, ఆనంద్, రంగధామం, ఎంవీ.రాజశేఖర్ ఆయా ప్రాంతాల జర్నలిస్టులు పాల్గొన్నారు.





# బనగానపల్లెలో సభ్యత్వ నమోదు ప్రారంభం

జర్నలిస్టుల ఉన్నతికి వారి సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) బలోపేతం చేయడం ప్రతి జర్నలిస్ట్ కర్తవ్యం అని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ పేర్కొన్నారు ఏప్రిల్ 2న బనగానపల్లెలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సీనియర్ జర్నలిస్టులు సాక్షి ఆర్ సి ఇంచార్జి ఏపీడబ్ల్యూజేఎఫ్ బనగానపల్లె డివిజన్ అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డి ,మండల గౌరవ అధ్యక్షులు మండ్ల రఘురామిరెడ్డిలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జర్నలిస్టులకు సభ్యత్వాన్ని ఇచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జర్నలిస్ట్ సభ్యత్వాన్ని పొందాలని జర్నలిస్టులకు అండగా ఉండే సంఘం లో ప్రతి జర్నలిస్టు ఉండాలని కోరారు. అనంతరం జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డిలు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం, హక్కుల కోసం, రాయితీల కోసం నిరంతరం రాజీ లేని పోరాటం చేస్తున్నా ఏపీడబ్ల్యూజేఫ్ లో ప్రతి జర్నలిస్టు సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. సంఘం నిర్మాణానికి జర్నలిస్టుల ఉన్నతికి సభ్యత్వం ముఖ్యమని, ప్రతి జర్నలిస్టు సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి వెంకటేశ్వర్లు, ఈనాడు వెంకట రాముడు, ఏపీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ ఉపాధ్యక్షులు టీవీ9 జోహార్, మండల అధ్యక్షులు ప్రజాశక్తి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి సాక్షి ఎస్ బాల చెన్నయ్య, ఉపాధ్యక్షులు సిటీ కేబుల్ రఘురామిరెడ్డి, నేను సైతం మధు , మండల కార్యదర్శి సూర్య రాజేష్, జర్నలిస్టులు టీవీ5 సుబ్బయ్య, ఈనాడు నగేష్, మా వారధి బాలయ్య, దిశా కుమారస్వామి, ఆంధ్ర నాడి సుధాకర్, జనం న్యూస్ దస్తగిరి, జె టి వి న్యూస్ సతీష్ కుమార్ ,ప్రసాద్, మనోహర్ తదితరుల జర్నలిస్టులు పాల్గొన్నారు.



**మార్చి 17, 18 తేదీల్లో జరిగిన కర్నూలు, నంద్యాల జిల్లాల కన్వీనింగ్ కమిటీల సమావేశానికి హాజరైన ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్.వెంకట్రావుకు స్వాగతం పలికిన జిల్లా నాయకులు**



# ఏపీడబ్ల్యూజేఎఫ్‌ను బలోపేతం చేయాలి

జర్నలిస్టుల ఉన్నతికి వారి సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) బలోపేతం చేయడం ప్రతి జర్నలిస్ట్ కర్తవ్యం అని సీనియర్ జర్నలిస్ట్ సాక్షి ఎడిషన్ ఇంచార్జ్ పి.ఎస్.శ్రీనివాసులు నాయుడు అన్నారు. సమాచార కార్యాలయం దగ్గర మీడియా రూమ్ ముందు ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నగర అధ్యక్షుడు బి.శివ కుమార్ అధ్యక్షతన సీనియర్ జర్నలిస్ట్ సాక్షి ఎడిషన్ ఇంచార్జ్ పి.ఎస్.శ్రీనివాసులు నాయుడు, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.గోరంట్లప్ప, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డి.హుస్సేన్‌లు హాజరయి మొదటి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జర్నలిస్ట్ సభ్యత్వాన్ని పొందాలని జర్నలిస్టులకు అండగా ఉండే సంఘం లో ప్రతి జర్నలిస్టు ఉండాలని కోరారు. అనంతరం జిల్లా కన్వీనర్ కె.నాగేంద్ర,కో కన్వీనర్ జి.రమేష్‌లు మాట్లాడుతూ జిల్లా లో ఏపీడబ్ల్యూజేఎఫ్ నిర్మాణానికి జర్నలిస్టుల ఉన్నతికి సభ్యత్వం ముఖ్యమని ప్రతి నియోజకవర్గంలో విరివిరిగా సభ్యత్వాలను నమోదు చేయాలని ప్రతి జర్నలిస్టు సభ్యత్వం పొందేలా నియోజకవర్గ కమిటీలు మండల కమిటీలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వద్దే శ్రీనివాసులు,

### సభ్యత్వ నమోదులో పలువురు సీనియర్లు

పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి వై సుజాత, కోశాధికారి మధు, నగర సహాయ కార్యదర్శి సునీల్ కుమార్ , ఏపీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకుడు రాజశేఖర్ నాయుడు, జర్నలిస్టులు శివశంకర్ సురేష్, దామోదర్, ఎర్రమల, అనిల్, రఫిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

### కన్వీనింగ్ కమిటీ సమావేశం

కర్నూలులో మార్చి 17వ తేదీ ఫెడరేషన్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాల గురించి ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్. వెంకట్రావు వివరించారు. జిల్లాలో సభ్యత్వ నమోదు, నియోజకవర్గ కమిటీల ఏర్పాటు పూర్తిచేయాల్సిన అవసరం గురించి వివరించారు. అనంతరం జిల్లా మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని జర్నలిస్టులందరినీ కలుపుకొని పోవడం ద్వారా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి టి.మద్దులేటి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ నాగేంద్ర, వివిధ నియోజకవర్గాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని తమ అభిప్రాయాలను వివరించారు. సంఘ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రభ విలేకరి పై దాడి




ప్రకాశం జిల్లా బేస్తవారిపేట లోని ఓ రాజస్థాన్ టీ దుకాణం వద్ద ఆంధ్రప్రభ విలేకరి దగ్గుబాటి రంగస్వామి పై చెందిన మూల నారాయణరెడ్డి అనే వ్యక్తి తీవ్రంగా దాడి చేశారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాజస్థాన్ టీ కొట్టు నందు టీ తాగడానికి వచ్చిన మూల నారాయణరెడ్డి అనే వ్యక్తి విలేకరులందరినీ వర్ణించలేని పదజాలంతో దూషిస్తున్నప్పుడు అక్కడే ఉన్న ఆంధ్రప్రభ విలేకరి దగ్గుపాటి రంగస్వామి తమ్ముడు విలేకరులు అని మాట్లాడకుండా నీ దృష్టిలో ఎవరైతే అక్రమంగా సంపాదించారో వారిని వెళ్లి అడగండి అంతేగాని ఒకరి చేసిన దానికి అందర్నీ అనటం పద్ధతి కాదు అని సమాధానమిచ్చారు. ఆ విషయంపై ఆగ్రహించిన మూల నారాయణరెడ్డి నువ్వేంది చెప్పేది అంటూ విలేకరి రంగస్వామి పై దాడికి దిగాడు. అతని దగ్గర ఉన్న తన ద్విచక్ర వాహన తాళంతో కన్ను దగ్గర పొడిచాడు. పొడిచిన దగ్గర సుమారు మూడు కుట్ల వరకు పడ్డాయి. అంతటితో ఆగకుండా మీ విలేకరులతోటి. ఏమైతది నన్ను ఎవరు ఏమి చేయలేరు అని బెదిరింపులు లకు పాల్పడం చూసిన స్థానికులు పత్రికా స్వేచ్ఛ కు ఇంతటి అవమానం జరగటం మేము ఎక్కడా చూడలేదు అని స్థానికులు నివ్వెర పోయారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరు

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్య పరిష్కారం కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తున్నదని రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావు పేర్కొన్నారు. నంద్యాలలో మార్చి 17వ తేదీ జిల్లాస్థాయి జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు గోరంట్లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, పెన్షన్లు, వారి పిల్లలకు విద్యాసంస్థల్లో రాయితీ కోసం ప్రభుత్వం పై కొన్ని సంవత్సరాలుగా వత్తిడి తీసుకొస్తున్నామని తెలియజేశారు. దాడులను నియంత్రించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని వారు కోరారు. ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కాకర్ల శివ, కార్యదర్శిగా జగన్మోహన్, కోశాధికారిగా జాషువా, ఉపాధ్యక్షులుగా ప్రకాష్, సాక్షిగిరి, సాక్షి సుబ్బారాయుడు, మస్తాన్ సహాయ కార్యదర్శిగా అబ్దుల్ ఇక్బాల్ రాజు నాగరాజు పవన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరందరితో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మౌలాలి, నంద్యాల జిల్లా కన్వీనర్ మద్దయ్య, కర్నూలు జిల్లా కన్వీనర్ నాగేంద్ర, గౌరవాధ్యక్షులు మాదాల శ్రీనివాసులు, గౌరవ సలహాదారు శ్రీనివాసులతో పాటు ఆళ్లగడ్డ బనగానపల్లె డోన్ ఆత్మకూరు పాణ్యం నుంచి పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు,

## పెద్దాపురం సివిఆర్ విలేకరిపై దాడి

ఎన్నికల ప్రచారం ఇంకా ఊపందుకోక ముందే మీడియాపై దాడులు మొదలయ్యాయి. చెదురుమదురు సంఘటనలు పెరగకముందే విలేకరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. అటువంటి సంఘటనే కాకినాడ జిల్లా పెద్దాపురంలో చోటుచేసుకుంది.

పెద్దాపురం సివిఆర్ న్యూస్ విలేకరి రమేష్ ఎన్నికల ప్రచారం సాగిస్తున్న ఒక ప్రదర్శనకు సంబంధించి విధినిర్వహణలో ఉండగా దాడి జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురంలో నిర్వహిస్తున్న ప్రజాసంకల్పయాత్ర ప్రదర్శన జరుగుతుండగా పోలీసులు ఆ ప్రదర్శనకు ఎన్నికల కమిషన్ అనుమతి లేదని అడ్డుకున్నారు. ఈ విషయమై పోలీసులకు ఆ పార్టీ కార్యకర్తలకు వాగ్వాదాం జరుగుతోంది. ఆ సంఘటనను చిత్రీకరిస్తున్న సివిఆర్ విలేకరి రమేష్‌పై ఆ పార్టీ కార్యకర్తలు దాడికి దిగారు. ఈ విషయమై పోలీసులకు చెప్పే ప్రయత్నం చేస్తుండగానే రమేష్‌ను తోసేసి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ లాక్కున్నారు. ఆ ఫోన్‌లో చిత్రీకరించిన ఫుటేజీని తొలగించారు. రాజకీయ నాయకులు మీడియాలో విధినిర్వహిస్తున్న విలేకరుల పట్ల ఇటువంటి దాడులకు పాల్పడడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తోంది. సివిఆర్ విలేకరి రమేష్‌పై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని కోరుతోంది.

# చిన్న తప్పుల చిక్కులు

– శ్రీధర్‌రావు

ఈ తప్పులు అందరం చేస్తూనే ఉన్నాం. కనుక తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని సంగ్రహించి ఇలా ఇక్కడ ఇస్తున్నాం.

కొందరు రచయితలూ, పాత్రికేయులూ కొన్ని తప్పులు రాస్తున్నారు.

ఉదాహరణకు: 80 కోట్ల మంది ప్రజలు అని రాస్తారు. 'మంది' అన్నా 'ప్రజలు' అన్నా ఒకటే 80 కోట్ల మంది అంటే సరిపోతుంది.మంది ప్రజలు అంటే పేపర్ కాయితం అన్నట్టు ఉంటుంది.

కి,కు లు రాసేప్పుడు 'ఇ'కారం వస్తే కి వాడుతాం, మిగతా చోట్ల 'కు' వాడాలి.

ఉదాహరణ: అతనికి, ఆమెకు, గోపాల్‌కు, రాణికి, రమకు..... కాని అన్ని చోట్లా 'కి' అని రాస్తున్నారు.

అది కృతకంగా ఉంటుంది.

వానాకాలం, శీతాకాలం, ఎండాకాలం అని రాయటం తప్పు. అలా రాస్తే సవర్ణదీర్ఘ సంధి ఏర్పడి 'అకాలం' అవుతుంది.

వానంఅకాలం వానాకాలం కనుక వానకాలం, శీతకాలం, వర్షకాలం, ఎండకాలం అని రాయాలి.

**చిన్న చిన్న తప్పులు**

'కొంత కాలంగా', ' వారం రోజులుగా ' ల్లోనే గతం ఉంటుంది.

' గత కొంత కాలంగా' , ' గత వారం రోజులుగా ' అని ' గత' ను చేర్చాల్సిన పని లేదు.

సోమవారం నుంచి ఒంట్లో బాలేదు అంటే వచ్చే సోమవారం నుంచి అన్నట్టు కాదుగా, ' గత ' అవసరం ఏముంది?

' గత ఏడాది ' అని రాసేకన్నా నిరుడు, నిరుటి లాంటి అచ్చ తెలుగు మాటలు రాయొచ్చు, బావుంటుంది.

భార్యామణి, సతీమణి అంటే భార్యల్లో / సతుల్లో మణి వంటిది అని అర్థం.

ఆయన భార్యమణి అని రాస్తే ఆయనకు ఈ భార్య తో పాటు మరి కొంతమంది భార్యలు కూడా ఉన్నారని అర్థం.

16 వేల మంది భార్యలున్న శ్రీకృష్ణుడి విషయం లో అలా రాయవచ్చు. " భార్యామణిన్ సత్యభామా మణిన్" అని.

ఆయన భార్య, ఆయన సతి అని రాస్తే సరిపోతుంది.

భార్యకు బదులు ఆయన సహచరి అని కూడా రాయవచ్చు.

'అవకాశం' అనే మాటను కొందరు పూర్తి విరుద్ధమైన అర్థంలో వాడుతున్నారు. అవకాశం అంటే మనకేదైనా మంచి జరుగనున్నట్టయితే ' అవకాశం ' అనే మాట వాడుతాం. ఉద్యోగం వచ్చే అవకాశం, వానలు కురిసే అవకాశం..... అలా, కాని తుఫాన్ వచ్చే అవకాశం, మృతుల సంఖ్య పెరిగే అవకాశం, యుద్ధం మరింత ముదిరే అవకాశం అని రాస్తున్నారు,

అవి అవకాశాలు కావు.

నిజానికి ఇలాంటప్పుడు 'ప్రమాదం' అనే మాట వాడాలి.

తుఫాను వచ్చే ప్రమాదం, యుద్ధం మరింత ముదిరే ప్రమాదం....

అని సూచన అనే మాట వాడవచ్చు మధ్యేమార్గంగా.

పదాల లోకి వెళ్తే కలం కదలదు. నేను రాస్తున్నదంతా నిత్యం వాడుతున్న పదాల గురించే.

నిజానికి పదాల పుట్టుక ప్రకారం

' జయంతి ' ' వర్ధంతి ' కావాలి,

'వర్ధంతి' 'జయంతి' కావాలి.

పెరిగే వారికి చేసే పండుగ వర్ధంతి అవుతుంది...

ఇప్పుడు అలా రాస్తే కొంప మునుగుతుంది.

పుస్తెల తాడునూ, జంధ్యాన్ని, మొలతాడునూ, బాణం వల్లే తాడునూ తెగిపోయింది అని అనరు,' పెరిగింది ' అంటారు. తెగిపోయిందనటం అపశకునంగా భావిస్తారు.

ధాన్యం అయిపోయిందనరు, నిండుకుంది ( నిండింది) అంటారు.

ఈ సంగతి భాషావేత్తలకు వదిలేసి చిన్న చిన్న దోషాలను సవరించుకుందాం.

అణుబాంబు విస్ఫోటనం, బాంబు విస్ఫోటనం అని అతి సాధారణంగా రాస్తున్నారు

విస్ఫోటనం అన్నా, స్ఫోటకం అన్నా కూడా మొటిమలు, చిన్న పొక్కులు, బొబ్బలు అని అర్థం.

'బాంబు పేలుడు ' అని రాస్తే మంచిది. (ప్రేలుడు కాదు.)

స్ఫోటకం మచ్చలు అంటే మచ్చలని అర్థం.

దిన పత్రికలు కాదు కాని రచయితలు మాత్రం ఇంకా 'వ్రాయటం' అని రాస్తున్నారు.

అది రాయటం, వ్రాసుకోవటం కాదు రాసుకోవటం.

'అర్ధం', 'అర్థం' అనే మాటల్లో చిన్న భేదం ఉంది.

'థ' ఒత్తు తో రాస్తే దానర్థం ధనం, డబ్బు, పదాల అర్థం అవుతుంది.

'ధ' ఒత్తు తో రాస్తే అది 'సగం', 'తునక' అవుతుంది.

అర్ధశాస్త్రం అంటే సగం శాస్త్రం అని అర్థం.

అర్థశాస్త్రం అంటే ఎకనామిక్స్.

**(శ్రీధర్ రావు కార్టూనిస్ట్ ఫేస్బుక్ నుండి సంగ్రహణ)**



# THE FACE OF THE STATUE OF LIB-ERTY

How did the widow of the creator of the Singer sewing machines give her face to the Statue of Liberty?““Isabella Boyer's life is like a thrilling novel. She was born in Paris, in a family of an African pastry chef father and an English mother. Her name was Isabella, a beautiful name that should have been the basis of a beautiful destiny. It quickly became clear that nature gave Isabella a special beauty.““At 20, she marries sewing machine maker Isaac Singer, 50, and after his death becomes the richest woman in the country. And no wonder she was chosen as the model for the Statue of Liberty, because she embodies the American dream come true. After becoming a widow, Isabella began traveling the world, seeking new knowledge and exciting chal- శ్రీవఅస్త్రవం, ఙుతీ too young to be buried under mourning clothes.““She remarried Dutch violinist Victor Robstett, who is a world celebrity and an earl, so Isabella also becomes a countess. Soon Isabella becomes the star of showrooms in America and Europe, and is invited to all world events. At one of them, she met the famous French sculptor Frederick Bartoldi. At the time, Bartoldi was strongly impressed by his trip to the United States, by the size of the country, by its natural resources, by the population there, and had already accepted the proposal to create a statue symbolizing the independence of the United States. ““The sculpture was supposed to be a gift from France in honor of the 100th anniversary of the country's independence. Thus the idea of a giant statue depicting a woman holding a torch in one hand and plates in the other was born, with the date of adoption of the Declaration of Independence of the United States.““Bartoldi was so impressed by Isabella's face that he decided to use it as a model for his sculpture. Therefore, on Bedlow Island in the Gulf of New York, the Statue of Liberty was erected with the figure of an ancient goddess, but with the face of Isabella Boyer.“Isabella marries for the third time, at the age of 50, to Paul Sohege, a famous collector of art.““She died in Paris in 1904 at age 62. She is buried in Passy Cemetery.“But the statue with his face continues to rise over Bedlow Island, symbolizing America's first pride, freedom.

# ఎన్నికల వేళ ఏపిలో 100 కోట్లు స్వాధీనం



ఎన్నికల వేళ ఏపీలో ఇప్పటి వరకు రూ. 100 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వివిధ చెక్ పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు సరిహద్దు ప్రాంతాలు, జిల్లా సరిహద్దుల వద్ద సోదాలను మరింత విస్తృతం చేస్తున్నామని వివరించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీసు బలగాలు, ఇతర ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీలతో సమాచారాన్ని ఎప్పటికప్పుడు షేర్ చేసుకుంటున్నట్లు తెలిపారు. అయితే ఈ తనిఖీల్లో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా వ్యవహరించాలని బృందాలను ఆదేశించినట్లు సీఈవో వివరించారు.

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపర్చే నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఇతర వస్తువుల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాను ఉంచడం జరిగిందన్నారు. అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రంలోని పలు చెక్ పోస్టుల ద్వారాను మరియు పోలీస్, ఎక్సైజ్, ఇన్కమ్ ట్యాక్సు, ఫారెస్టు, ఇడి, ఎన్సీబి, ఆర్పిఎఫ్, కస్టమ్స్ తదితర 20 ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలకు పైబడి ఓటర్లను ప్రభావింతం చేసే వస్తువులపై నిరంతరం నిఘా కాస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫలితంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తదుపరి నుండి రాష్ట్రవ్యాప్తంగా రూ. 100 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఫ్రీ బీస్, ఇతర వస్తువులను జప్తు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపర్చే నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఇతర వస్తువుల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాను ఉంచడం జరిగిందన్నారు. అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రంలోని పలు చెక్ పోస్టుల ద్వారాను మరియు పోలీస్, ఎక్సైజ్, ఇన్కమ్ ట్యాక్సు, ఫారెస్టు, ఇడి, ఎన్సీబి, ఆర్పిఎఫ్, కస్టమ్స్ తదితర 20 ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలకు పైబడి ఓటర్లను ప్రభావింతం చేసే వస్తువులపై నిరంతరం నిఘా కాస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫలితంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తదుపరి నుండి రాష్ట్రవ్యాప్తంగా రూ. 100 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఫ్రీ బీస్, ఇతర వస్తువులను జప్తు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

ఇందులో కేవలం గత 24 గంటల్లోనే రూ. 197.66 లక్షల విలువైన వస్తువులను జప్తుచేయడం జరిగిందన్నారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన నాటి నుండి నేటి వరకూ చేయబడిన మొత్తం జప్తులో రూ. 2,503.13 లక్షల నగదు, రూ. 1,249.68 లక్షల విలువైన 6,14,837.76 లీటర్ల లిక్కర్, రూ. 205.94 లక్షల విలువైన 68,73,891.25 గ్రాముల డ్రగ్స్ ను, రూ. 5,123.58 లక్షల విలువైన 11,54,618.90 గ్రాముల ప్రెషస్ మెటల్స్ను, రూ. 242.94 లక్షల విలువైన 4,71,020 ఫ్రీ బీస్ను (ఉచితాలను) మరియు 704.66 లక్షల విలువైన 9,84,148.09 ఇతర వస్తువులను జప్తుచేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్)

## విశాఖపట్నంలో జరుగుతున్న కార్యవర్గానికి ప్రధానకార్యదర్శి నివేదిక

విశాఖపట్నం,
దిః 07-03-2024

**మిత్రమా!**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) గత కార్యవర్గ సమావేశం విజయవాడ టాగూర్ గ్రంథాలయంలో 2023 సెప్టెంబరు 15వ తేదీ జరిగింది. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా నేటివరకు జరిగిన కార్యకలాపాల వివరాలను తెలియజేస్తున్నాం. 2024 మీడియా డైరీ జమాఖర్చులు, 2023 సెప్టెంబరు నుంచి 2024 ఫిబ్రవరి వరకు జమాఖర్చుల వివరాలను కార్యవర్గ ఆమోదం నిమిత్తం ప్రవేశపెడుతున్నాం.

**వ్యవస్థాపక దినోత్సవం:**

నవంబరు 5వ తేదీ అన్ని జిల్లా కేంద్రాల్లో వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. చాలాచోట్ల రోగులకు పండ్ల పంపిణీ, పేదలకు బట్టల పంపిణీ, అన్నదాన శిబిరాలను నిర్వహించారు. ప్రత్యేక సంచిక ఇప్పటికీ తీసుకురాలేకపోయాం. కేవలం విశాఖపట్నం జిల్లా మాత్రమే 75వేల రూపాయల ప్రకటన పంపింది. మిగిలిన జిల్లాలు స్పందించలేదు. వ్యాసాలు పంపలేదు. అయితే సీనియర్ జర్నలిస్టులు పలువురు అడిగిన వెంటనే వ్యాసాలు పంపారు. న్యూఢిల్లీ నుంచి డియుజె నాయకురాలు సుజాత మథోక్ వ్యాసం పంపారు. వచ్చిన వాటితో తక్షణమే ప్రత్యేక సంచిక తీసుకువస్తే సముచితంగా ఉంటుంది.

**జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు:**

జర్నలిస్టులకు మూడుసెంట్ల చొప్పున ఇంటిస్థలం కేటాయించేందుకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయంపై రాష్ట్రంలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నవంబరు 8వ తేదీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాల్లో స్థలాల కేటాయింపునకు సంబంధించి కమిటీలు ఏర్పాటైనాయి. జాబితాలు తయారవుతున్నాయి. స్థలాల కేటాయింపు త్వరితగతిన జరిగేందుకు జిల్లా కమిటీలు స్పందించాలని కోరుతూ రాష్ట్ర కేంద్రం నుంచి ఎప్పటికప్పుడు సమాచారం పంపించాం. ఎన్‌టిఆర్, కర్నూలు జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలు స్పందించలేదు. జిల్లాల్లో మండలాల వారీగా ఎంతమంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్నారు, వారికి ఎంత భూమి అవసరమవుతుంది, ఎంత అందుబాటులో ఉంది తదితర అంశాలపై జిల్లా కమిటీ దృష్టి సారించేట్టు చూడాలి. కానీ చాలా జిల్లాల్లో సమాచార శాఖ పంపిన జాబితాకు సంబంధించి రేషన్ కార్డులు, ఆధార్‌కార్డులు ఉన్నాయా,లేదా తదితర అంశాలపై దృష్టి సారిస్తున్నారే తప్ప స్థల కేటాయింపును సంబంధించిన అంశాలపై కాదు. కనుక ఎక్కడికక్కడ జిల్లా కమిటీలు స్పందించి జిల్లా కమిటీలపై వత్తిడి పెంచితే జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు వ్యవహారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

**జిల్లా కమిటీల ఏర్పాటు:**

సెప్టెంబరు 30వ తేదీ నాటికి కొత్త జిల్లాల్లో తాత్కాలిక కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. నియోజకవర్గ కమిటీలు, జిల్లా మహాసభల నిర్వహణ పూర్తి చేయాలని కోరాం. కాకినాడ, ఏలూరు, నెల్లూరు జిల్లాల మహాసభలు పూర్తయ్యాయి. జిల్లా మహాసభలు పూర్తిచేసుకున్న జిల్లాలు నియోజకవర్గ కమిటీల వివరాలను, సభ్యత్వ జాబితాలను వెంటనే పంపాలి. గతంలో ఏర్పడిన నియోజకవర్గ కమిటీలు మినహా కొత్తగా జిల్లాల్లో స్పందన లేదు. కొత్త జిల్లాలకు కన్వీనింగ్ కమిటీ కర్నూలు, నంద్యాలలో మినహా ఎక్కడా జరగలేదు. అన్ని జిల్లాలలో నియోజకవర్గ కమిటీల ఏర్పాటుతో పాటు జిల్లాల మహాసభలను నిర్దిష్ట సమయంలో పూర్తిచేసేందుకు వీలుగా ఈ కార్యవర్గం తగిన కార్యాచరణ రూపొందించాలి.

అన్నింటినీ మించి తొలిసారిగా మనం 2023 సంవత్సరంలో కార్మిక శాఖకు యాన్యువల్ రిటర్న్స్ సమర్పించడంలో విఫలమయ్యాం. కొత్త జిల్లాల ప్రాతిపదికన సభ్యత్వ జాబితాలను పంపించాలని జిల్లాలను కోరాం. ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలు మినహా మిగిలినవారు స్పందించలేదు. ఇప్పటికైనా 2023 సభ్యత్వం కొత్త జిల్లాల ప్రాతిపదికన జాబితాలు పంపితే ఆలస్యంగానైనా యాన్యువల్ రిటర్న్స్ సమర్పించవచ్చు. మరో పక్క 2024 మార్చి నెల కూడా వచ్చింది. కనుక ఈ యేడాదికి యాన్యువల్ రిటర్న్స్

సమర్పించాలి.

**సభ్యత్వం:**

సభ్యత్వ నమోదు, పునరుద్ధరణకు సంబంధించి ప్రతియేటా జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని కోరుతున్నప్పటికీ జిల్లా శాఖలు స్పందించడం లేదు. ఈ పరిస్థితి వల్ల సంఘ కార్యాలయ నిర్వహణ కుంటుపడుతున్నది. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా శాఖలు సభ్యత్వం వెంటనే పంపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**జర్నలిస్టుల్లో పెరుగుతున్న ఆత్మహత్యలు:**

గత సమావేశం తరువాత మరో ఇద్దరు జర్నలిస్టులు ఆత్మహత్య చేసుకున్నారు. హైదరాబాద్‌లో ఈనాడు విలేకరి ఎ.నర్సింగరావు, శ్రీకాకుళం జిల్లా లావేరులో సాక్షి టివి విలేకరి జి.దామోదర్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వాలు, మీడియా యాజమాన్యాలు ఈ అంశంపై స్పందించాల్సి ఉంది. ఉద్యోగ భద్రత ప్రధాన సమస్య కావడం వల్లనే ఈ పరిస్థితి ఎదురవుతున్నదని ఫెడరేషన్ అభిప్రాయపడుతోంది. రాష్ట్రమంతటా ఈ అంశంపై చర్చ జరిగేందుకు వీలుగా ఒక పెద్ద కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుంది.

**జర్నలిస్టులపై పెరుగుతున్న దాడులు:**

ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయి. రాజకీయ వైషమ్యాలు, మీడియా యాజమాన్యాలు అనుసిస్తున్న వైఖరి కారణంగా జర్నలిస్టులు బలిపశువులవుతున్నారు. అధికార పార్టీ అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభ కవరేజీకి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై ఆ పార్టీ అనుచరులు విచక్షణారహితంగా దాడి చేశారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళన చేశారు. ఫెడరేషన్ జిల్లా శాఖలు ఈ అంశంపై స్పందించి ఆందోళనలో భాగస్వాములయ్యారు.

ఆ సంఘటన మరపునకు రాకముందే కర్నూలులో కాటసాని అనుచరులు ఈనాడు కార్యాలయం ఎదుట ఆందోళన చేసి పత్రికలను తగుల బెట్టారు. భయోత్పాతవాతావరణాన్ని సృష్టించారు. ఈ సంఘటనపై ఫెడరేషన్ జిల్లా శాఖలు స్పందించి ఆందోళన చేశాయి.

వీటికి ముందు ఒకటి, ఆరా చిన్న చిన్న సంఘటనలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగాయి. రాజకీయ వ్యవస్థ మీడియాను భయభ్రాంతం చేసేందుకు ప్రయత్నించడం సరైన పద్ధతి కాదు. మీడియా యాజమాన్యాలు కూడా తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రజాప్రయోజనాన్ని విస్మరించడం సరికాదు. ఫలితంగా క్షేత్రస్థాయిలో పనిచేసే జర్నలిస్టులు ఇబ్బందుల పాలవుతున్నారు. ఉద్యోగ భద్రతకు తోడు దాడుల భయం కూడా పెరుగుతున్నది. ఈ అంశంపై రాష్ట్రంలోని జర్నలిస్టులను చైతన్యపరిచేందుకు ప్రజాస్వామ్య శక్తులను కలుపుకుని పోయే రీతిలో రాష్ట్ర స్థాయి సదస్సులు నిర్వహించడం అవసరమని ఫెడరేషన్ భావిస్తోంది.

**2024 మీడియా డైరీ:**

ఈ యేడాది మీడియా డైరీ ప్రచురించాం. విశాఖపట్నం, కర్నూలు, ఎన్‌టిఆర్, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాల నుంచి ప్రకటనలు వచ్చాయి. రాష్ట్ర కార్యాలయ నిర్వహణ, మన కార్యాకలాపాల నిర్వహణకు మిగిలిన జిల్లాల తోడ్పాటు ఉండే బాగుంటుంది.

జిల్లా కమిటీలు చురుకుగా పనిచేయడం ద్వారా మాత్రమే సంఘ పటిష్టత సాధ్యం. అందుకు అనువైన రీతిలో కార్యవర్గం తగిన నిర్ణయాలు తీసుకుంటుందని భావిస్తున్నాం.

ఫెడరేషన్‌ను మరింత పరిపుష్టం చేసేందుకు 26 జిల్లాల కమిటీల ఏర్పాటు, అన్ని నియోజకవర్గాల్లో కమిటీలు ఏర్పాటుచేసి జిల్లాల మహాసభలను విజయవంతం చేసేందుకు తగిన కార్యాచరణను ఈ కార్యవర్గ సమావేశం రూపొందించాలని కోరుకుంటున్నాం. రాష్ట్ర మహాసభ నిర్వహణకు వీలుగా నిర్దిష్ట సమయంలోగా ఈ పనులన్నీ పూర్తిచేసేందుకు ఫెడరేషన్ ఆఫీస్‌బేరర్లు అందరూ, జిల్లాల కమిటీల బాధ్యులు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వ శాఖల వద్ద ప్రత్యేకించి కార్మిక శాఖకు ప్రతియేటా సమర్పించే యాన్యువల్ రిటర్న్ విషయంలో ఎంతమాత్రం అలసత్వం పాటించకుండా వెంటనే కొత్త జిల్లాల సభ్యత్వ జాబితాలు రాష్ట్ర కేంద్రానికి సమర్పించాలి. రాష్ట్ర కేంద్రానికి చెల్లించాల్సిన పాత బకాయిలు, 2024 డైరీ ప్రకటనల మొత్తాన్ని వెంటనే చెల్లించాలని జిల్లా శాఖలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

అభివందనాలతో

భవదీయుడు

(జి.ఆంజనేయులు)

ప్రధానకార్యదర్శి

శ్రీ ఐఏఎస్ ది: 11-03-2024

జిల్లా కలెక్టర్,

జిల్లా..

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు్స ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మార్చి 11వ తేదీ అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు గురించి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించాం. అందులో భాగంగా ఈ వినతిపత్రాన్ని అందజేస్తున్నాం. జర్నలిస్టులకు మూడుసెంట్ల ఇంటిస్థలం కేటాయింపు వెంటనే జరిగేందుకు వీలైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

1. జిల్లాలో కమిటీలు ఇప్పటికే జాబితాలను తయారు చేశారు. ఫిబ్రవరిలో మరోవారం రోజులు దరఖాస్తుకు అవకాశం కల్పించడం ద్వారా మరికొంతరు జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేశారు. తుది జాబితాను తయారు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

2. జాబితాలోని జర్నలిస్టులకు ఆయా మండలాల్లో, జిల్లా కేంద్రంలో ఎంతభూమి అవసరమో అంచనాలు తయారుచేసి అందుబాటులో ఉన్న భూమి వివరాలను సేకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

3. భూమి అందుబాటు ఉన్న ప్రాంతాల్లో ధర నిర్ణయం జరిగి జర్నలిస్టులు ఎంతమొత్తం, ఎప్పటిలోగా చెల్లించాలో కమిటీలు నిర్ణయిస్తే అందుకు అనుగుణంగా జర్నలిస్టులు సంసిద్ధులవుతారు. ఆర్దికంగా బలహీనస్థితిలో ఉన్నవారం కనుక తగినంత సమయం ఇస్తే బాగుంటుందని అభ్యర్ధిస్తున్నాం.

మా విన్నపాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేసి త్వరితగతిన జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇంటిస్థలం కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

అభివందనాలతో.

భవదీయులు

అధ్యక్షులు కార్యదర్శి

శ్రీ ఐపిఎస్ ది: 11-03-2024

జిల్లా పోలీసు సూపరింటెండెంట్,

జిల్లా..

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు్స ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మార్చి 11వ తేదీ అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఈ వినతిపత్రాన్ని అందజేస్తున్నాం. విధినిర్వహణలో ఉండే జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

1. జర్నలిస్టులపై దాడుల నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వ హూంమంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా వెంటనే హైపవర్ కమిటీని నియమించాలని కోరుతున్నాం.

2. జిల్లాల్లో ఉన్నతస్థాయి పోలీసు అధికారుల నేతృత్వంలో దాడుల నిరోధ కమిటి ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. ఆ ఉత్తర్వులకు అనుగుణంగా వెంటనే జిల్లా స్థాయిలో దాడుల నిరోధ కమిటీలను నియమించాలని కోరుతున్నాం.

3. విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి జరిగితే వారికి విధినిర్వహణలో ఉండే ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి రక్షణ ఉంటుందో అటువంటి చట్టబద్ధమైన రక్షణ కల్పించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కోరుతున్నాం.

మా విన్నపాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేయడం ద్వారా త్వరితగతిన రాష్ట్రస్థాయిలో హైపవర్ కమిటీ, జిల్లాస్థాయిలో దాడుల నిరోధ కమిటీల ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

అభివందనాలతో.

భవదీయులు

అధ్యక్షులు కార్యదర్శి

# మార్చి 11న జర్నలిస్టుల రాష్ట్రవ్యాప్త ఆందోళన



రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే మూడు సెంట్ల ఇల్లు స్థలం కేటాయించాలని జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు వెంటనే కమిటీలను నియమించాలని, రాష్ట్రస్థాయిలో హైపవర్ కమిటీ, జిల్లా స్థాయిలో ఎస్పీల ఆధ్వర్యంలో కమిటీలను నియమించాలని, జర్నలిస్టుల ఆరోగ్య భీమా పథకం కొనసాగించేందుకు తక్షణమే ప్రభుత్వం త్వరలో జారీ చేయాలని కోరుతూ ఈ సమస్యలన్నిటిపై మార్చి 11న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్, ఉన్నత స్థాయి పోలీసు అధికారులకు వినతి పత్రాలను సమర్పించాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. విశాఖపట్నంలో మార్చి 7వ తేదీన జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ మేరకు వివిధ నిర్ణయాలను చేసింది. సమావేశ ప్రారంభంలో ఇటీవల కాలంలో మృతి చెందిన జర్నలిస్టులకు నివాళులు అర్పించారు. సమావేశాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ పివిజిడి ప్రసాదరెడ్డి ప్రారంభిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లో విశ్వవిద్యాలయం ప్రగతి, ఉపాధి అవకాశాలను వివరించారు. జర్నలిస్టులతోనే సమాజాభివృద్ధి సాధ్యమని కాబట్టి ప్రతి ఒక్కరు ఆంధ్ర విశ్వవిద్యాలయ అభివృద్ధిని సహకరించాలని కోరారు. శతాబ్ది ఉత్సవాలకు ఏ విధంగా ముస్తాబవుతున్నది ఆయన వివరించారు. ప్రతి జిల్లా నుంచి వచ్చిన జర్నలిస్టు విశ్వవిద్యాలయం అంతా కలియతిరిగి ఇక్కడ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు. ఇది ప్రజల యూనివర్సిటీ అన్నారు. యూనివర్సిటీ రిజిస్టార్ జేమ్స్ స్టీఫెన్ తో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శీను బాబు విశాఖ అర్బన్ అధ్యక్షులు పి. నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశానికి ఎస్ వెంకట్రావు అధ్యక్షత వహించారు. సమావేశ ప్రారంభంలో ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు ఆహుతులను వేదికపైకి ఆహ్వానించారు. కార్యవర్గ సమావేశ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా జర్నలిస్టులు ఓ శాంతి, మున్నీ లను సమావేశం శాలువాలతో సత్కరించింది. కార్యవర్గ సమావేశంలో వివిధ జిల్లాల నుంచి హాజరైన ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశ ఎజెండాపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లాల మహాసభలు పూర్తిచేసేందుకు కృషి చేయాలని జిల్లా శాఖలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి.





# నలుగురు విలేకరులపై అక్రమ కేసు నమోదు

చిత్తూరు జిల్లా వీకోట మండలానికి చెందిన నలుగురు విలేకరులపై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేశారు. వీకోట పట్టణంలో నిర్వహించిన పుష్పపల్లకి ఊరేగింపు సందర్భంగా కవరేజ్‌కి వెళ్ళిన విలేకరుల పట్ల పెద్దపంజాణి ఎస్సై శ్రీనివాసులు దురుసుగా ప్రవర్తించారు. దౌర్జన్యం చేసి విలేకరులపై విరుచుక పడ్డారు. విచక్షణారహితంగా ప్రవర్తించారు. ఇదేమిటని ప్రశ్నించిన విలేకరులను తీవ్రస్థాయిలో దూషించారు. ఇదంతా చూస్తున్న కొంతమంది స్థానికులు కలుగజేసుకొని వారు మీడియా కాలేజీకి వచ్చారు ఎందుకలా అని ప్రశ్నించే లోపు చెంగప్ప అనే వ్యక్తిపై ఎస్సై దాడికి పాల్పడ్డారు. గాయపడిన చెంగప్పను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. దీంతో అక్కడే ఉన్న స్థానికులు విలేకరులు, స్థానికుల పోలీసుల తీరుపై నిరసనకు దిగారు. గాయపడిన చెంగప్ప ఆస్పత్రిలో చేరిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు పరిస్థితిని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు విలేకరులు మరో 30 మంది స్థానికులపై కేసు నమోదు చేశారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న జర్నలిస్టులు వెంటనే స్పందించి వెంటనే ఆందోళన చేపట్టారు. పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమంగా బనాయించిన కేసులు ఉపసంహరించుకోవాలని దౌర్జన్యం చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వీకోట కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద పలువురు విలేకరులు నిరసన తెలియజేసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

# మూడు మీడియా ఛానల్లకు జరిమానా

ప్రింట్ మీడియా కంటే ఎక్కువగా బ్రాడ్‌కాస్ట్ మీడియాలో వండివారుస్తున్న కథనాలు ఎక్కువ విద్వేషాన్ని ప్రచారం చేస్తున్నాయనే అభిప్రాయం పెరుగుతోంది. విద్వేషాలు మతకలహాలను రెచ్చగొట్టేలా కార్యక్రమాలను ప్రసారం చేసిన కొన్ని మీడియా ఛానల్లపై న్యూస్ బ్రాడ్ కాస్టింగ్ అండ్ డిజిటల్ స్టాండర్డ్స్ అథారిటీ కొరడా ఝుళిపించింది. జరిమానా విధించడంతోపాటు ఆ కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను ఆన్లైన్ నుంచి తొలగించాలని ఆదేశించింది. లవ్ జిహాద్ పేరిట విద్వేషపూరిత కథనాల ప్రసారంపై ఇందర్‌జిత్ గోర్పడే అనే సామాజిక కార్యకర్త చేసిన ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టింది. టైమ్స్ నౌ నవభారత్ కు లక్ష రూపాయలు, న్యూస్ 18 ఇండియాకు 50 వేల రూపాయల చొప్పున జరిమానా విధించింది. శ్రీరామనవమి సందర్భంగా చోటు హింస గురించి ప్రసారం చేసిన కథనంలో ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకున్నందుకు ఆజ్‌తక్ ఛానల్‌ను ఎండి అండ్ బి డి ఎస్ ఏ హెచ్చరించింది. తమ వెబ్‌సైట్లు యూట్యూబ్ ఛానల్ నుంచి సంబంధిత వీడియోలను ఏడు రోజుల్లోగా తొలగించాలని ఆ మూడు ఛానళ్ళను ఎన్ బి డి ఎస్ ఏ అధ్యక్షుడు జస్టిస్ ఏకే సికరీ ఆదేశించారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ ఇంటి పేరు పై వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ రాహుల్ గాంధీకి శిక్ష పడిన వార్తను ప్రసారం చేస్తూ ఆజ్‌తక్ ఛానల్ కల్పిత వీడియోలో ఓ దొంగను చూపించడం పై యూత్ కాంగ్రెస్ చీఫ్ బీవీ శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. దీనిపై అజ్‌తక్‌ను ఎన్డీడీఎస్ ఎచ్చరించింది. సంబంధిత వీడియోలను యూట్యూబ్ ఛానల్ నుంచి తొలగించాలని స్పష్టం చేసింది. దీనితోపాటు భారత్‌లో మైనారిటీల గురించి అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా చేసిన వ్యాఖ్యలను ఖలిస్తాన్ ఏర్పాటు వాదులకు ముడి పెడుతూ కార్యక్రమాన్ని ప్రసాదం చేసినందుకు ఆజ్‌తక్‌కు 75 వేల రూపాయల జరిమానా విధించింది.

సర్క్యులర్ నెం. 55/2021/ప్రధానకార్యదర్శి దీ: 09-03-2024

రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు,

మిత్రమా!

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) కార్యవర్గ సమావేశం 2024 మార్చి 7వ తేదీ విశాఖపట్నంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్లాటినం జూబిలీ హాలులో ఉదయం 11 గంటలకు ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్.వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. తొలుత ఫెడరేషన్ కార్యదర్శి ఒ.శాంతి సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు. గత సమావేశం నుంచి ఇప్పటివరకు మరణించిన జర్నలిస్టులకు సమావేశం రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించింది. అధ్యక్షుని తొలి పలుకుల అనంతరం ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు కార్యకలాపాల నివేదిక, 2024 మీడియా డైరీ జమాఖర్చులు, 2023 సెప్టెంబరు నుంచి 2024 ఫిబ్రవరి వరకు జమాఖర్చుల నివేదిక ఆదాయ వ్యయాల వివరాలను కార్యవర్గం ముందుంచారు.

సమావేశానికి వివిధ కారణాల రీత్యా హాజరుకాలేకపోతున్నట్లు అమరయ్య, భక్తవత్సలం, నవీన్, జబీర్‌లు తెలియజేశారు.

కార్యవర్గ సమావేశంలో సంఘ ప్రస్తుత పరిస్థితి, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు బాధ్యతలను నిర్వర్తించడంలో అనుసరిస్తున్న వైఖరిపై సుదీర్ఘంగా చర్చించారు. గత కార్యవర్గ సమావేశంలో చేసిన నిర్ణయాల అమలును సమీక్షించారు. సంఘ నిర్మాణంపై జిల్లా శాఖలు తగిన శ్రద్ధ వహించడం లేదనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. సంఘ ఆర్థిక పరిస్థితిపై సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. జిల్లా శాఖలు చెల్లించాల్సిన సభ్యత్వం, ఇతర బకాయిలపై స్పందించాలని కోరింది. సమావేశ సమయానికి విశాఖపట్నం జిల్లా నుంచి పదివేలు, విజయనగరం నుంచి 20, 500/-, ఎన్‌టిఆర్ జిల్లా నుంచి 11.250/-, గుంటూరు, బాపట్ల జిల్లాల నుంచి 4,700/- సభ్యత్వ రుసుంగా చెల్లించారు. అన్ని జిల్లా శాఖలు తక్షణమే 2023 యాన్యువల్ రిటర్న్ కార్మిక శాఖకు సమర్పించేందుకు వీలుగా సభ్యత్వ జాబితాలను పంపించాలని సమావేశం జిల్లా శాఖలకు ఆదేశించింది.

సమావేశంలో జరిగిన చర్చల్లో నాగేంద్ర, మద్దయ్య, సుధాకర్, రత్నాకర్, వై.శ్రీనివాస్, ఎం.బి.నాథన్, హరీష్, జి.శీనుబాబు, నానాజీ, నారాయణ, రమేష్ నాయుడు, వెంకటేష్, ఒ.శాంతి, డి.రవికుమార్, మౌలాలి తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాల కార్యవర్గాలను తక్షణం సమావేశ పరచి కన్వీనింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలి. నవంబరులో తీసుకురావలసిన ప్రత్యేక సంచికను మార్చి నెలాఖరులోగా ఎట్టి పరిస్థితుల్లో తీసుకురావాలి. ఆ సంచికకు ప్రకటనలు, వ్యాసాలు పంపదలచినవారు వెంటనే స్పందించాలి. జిల్లా శాఖలు కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలని సమావేశం కోరింది.

**కార్యవర్గ నిర్ణయాలు:** 1. జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సంబంధించి మూడు సెంట్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో వెంటనే అమలు చేసేందుకు వీలుగా జిల్లా యంత్రాంగంపై వత్తిడి తెచ్చేందుకు మార్చి 11 తేదీ అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలి.

2. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నిరోధానికి రాష్ట్రస్థాయిలో హూంమంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ, జిల్లాల్లో పోలీసు ఉన్నతాధికారులతో కమిటీలను తక్షణమే ఏర్పాటుచేయాలని కోరుతూ జిల్లాల్లో కమిషనర్లు, ఎస్.పిలకు వినతిపత్రాలను అందజేయాలి. విధినిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగికి ఉండే చట్టబద్ధమైన రక్షణ విధినిర్వహణలోని జర్నలిస్టుకు కూడా కల్పించాలని డిమాండ్ వినతిపత్రంలో చేర్చాలి.

3. జర్నలిస్టుల్లో పెరిగిన ఆత్మహత్యలు, ఉద్యోగభద్రత కొరవడడం, ఇతర సమస్యలన్నింటి నేపథ్యంలో ఈ అంశాలన్నింటిపై చర్చించేందుకు వీలుగా రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

4. జిల్లాల ఉమ్మడి సమావేశాలు నిర్వహించి కన్వీనింగ్ కమిటీలను ఏర్పాటుచేయడం, జిల్లాల మహాసభల తేదీలను నిర్ణయించడం తదితర అంశాలపై రాష్ట్ర కేంద్రం నుంచి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అన్ని జిల్లాలు పర్యటించాలని సమావేశం నిర్ణయించింది. సమావేశానకి వచ్చిన వారిలో విజయనగరం జిల్లా సమావేశం మార్చి 15వతేదీ, విశాఖపట్నం-మార్చి 16, నంద్యాల మార్చి 17, కర్నూలు మార్చి 18,

ఏలూరు మార్చి 18లలో నిర్వహిస్తామని చెప్పారు. కర్నూలు, నంద్యాల సమావేశాలకు అధ్యక్షులు హాజరవుతారు. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరిసీతారామరాజు, ఏలూరు, జిల్లాలకు ప్రధానకార్యదర్శి హాజరవుతారు. గుంటూరు, బాపట్ల, కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాల సమావేశాలను రాష్ట్ర కేంద్రం నుంచి సమన్వయ పరిచి వెంటనే జరిగే ఏర్పాటు చేయాలి. మిగిలిన జిల్లాల నాయకులతో మాట్లాడి మార్చి నెలాఖరులోగా అన్ని జిల్లాల్లో కన్వీనింగ్ కమిటీల ఏర్పాటుతో పాటు జిల్లా మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు ఖరారు చేయాలని సమావేశం నిర్ణయించింది.

5. మార్చి నెలాఖరులోగా 2023 సభ్యత్వ జాబితాలు, 2024 సభ్యత్వ జాబితాలు రుసుంతో సహా అన్ని జిల్లా శాఖలు పంపించాలని సమావేశం నిర్ణయించింది.

6. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికలు కూడా జరగబోతున్న తరుణంలో రాష్ట్ర కేంద్రంతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో మీట్ ది మీడియా కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే అందుకు అనుగుణంగా రాష్ట్రకేంద్రంతో పాటు అన్ని జిల్లాల శాఖలు స్పందించాలని విజ్ఞప్తి చేసింది. నియోజకవర్గ కమిటీలు కూడా చురుకుగా ఉన్నందుకు స్థానికంగా అభ్యర్థులతో మీట్ ది మీడియా కార్యక్రమాలు నిర్వహించేందుకు గల అవకాశాలను పరిశీలించాలిన కోరింది. సంఘ ప్రతిష్ట పెరిగేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడాయి కనుక ఈ కార్యక్రమం తప్పనిసరిగా చేపట్టాలని సమావేశం నిర్ణయించింది.

7. ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ నిర్వహించేందుకు కాకినాడ, విశాఖపట్నం జిల్లా శాఖలు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. జిల్లా మహాసభలు పూర్తి చేసుకున్న అనంతరం ఈ అంశంపై రాష్ట్ర నాయకత్వం మరోమారు చర్చించి నిర్ణయం తీసుకోవాలని భావించడం జరిగింది.

అభివందనాలతో....

భవదీయుడు



(జి.ఆంజనేయులు)

ప్రధానకార్యదర్శి



# రాజకీయ ప్రకటనలకు ముందస్తు ఆమోదం తప్పనిసరి



**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా**

రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారానికి సంబంధించి రాజకీయ పార్టీలు అనుసరించాల్సిన పద్ధతుల గురించి తెలియజేసేందుకు వివిధ రాజకీయ పక్షాలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రకటనలు తప్పనిసరిగా ఎంసీఎంసీ కమిటీ ముందస్తు ఆమోదం పొందాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా వెల్లడించారు. జిల్లా స్థాయిలో ప్రసారం చేసే ప్రకటనలకు జిల్లా ఎంసీఎంసీ కమిటీ, రాష్ట్ర స్థాయిలో ప్రసారం చేయదలచిన ప్రకటనలకు రాష్ట్ర ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తెలపాల్సి ఉంటుందన్నారు. రాజకీయ ప్రకటనల విషయంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయదలచిన తేదీకి కనీసం మూడు రోజుల ముందు సంబంధిత రిజిస్టర్ అయిన రాజకీయ పార్టీలు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లో కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా రాజకీయ ప్రకటనలపై ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంసీఎంసీ కమిటీ సభ్యులు అడిషనల్ సీఈవో కోటేశ్వరరావు, దూరదర్శన్ కేంద్రం విజయవాడ రీజినల్ న్యూస్ యూనిట్ డిప్యూటీ డైరెక్టర్ జి.కొండలరావు, పీఐబీ మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ టి. హెన్రీ రాజ్, జాయింట్ సీఈఓ వెంకటేశ్వర రావు, కమిటీ కన్వీనర్, డిప్యూటీ సీఈవో మల్లిబాబు, రాష్ట్రంలోని ప్రధాన పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు టెలివిజన్ వ్యాఖ్యాత శాంతి స్వరూప్ కన్నుమూత



తొలి తెలుగు టెలివిజన్ వ్యాఖ్యాత శాంతి స్వరూప్ గుండెపోటుతో కన్నుమూశారు. తెలుగులో దూరదర్శన్ ప్రసారాలు ప్రారంభమయ్యాక వార్తలు ఇవ్వడం తరువాత కాలంలో ఆరంభమైంది. శాంతిస్వరూప్ న్యూస్‌రీడర్‌గా మొదలైన మొదటి న్యూస్ బులెటిన్ అందరినీ ఎంతో ఆకట్టుకుంది. దూరదర్శన్‌లో పనిచేసిన కాలంలో శాంతిస్వరూప్ వార్తలతో పాటు అనేక ఇతర కార్యక్రమాలకు కూడా వ్యాఖ్యాతగా వ్యవహరించారు. దూరదర్శన్‌లో సుదీర్ఘకాలం పనిచేసిన శాంతిస్వరూప్ వార్తలతో పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించేవారు. ఎటువంటి వార్తనైనా ప్రశాంతచిత్తంతో చెప్పే ఆయన వైఖరి అందరినీ ఆకట్టుకునేది. 1983 నవంబరు 14వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు దూరదర్శన్‌లో ప్రసారమైన తొలి లైవ్ వార్తల బులెటిన్‌లో ఆయనే వార్తలు చదివారు. లైవ్‌లో వార్తలు చదివే అనేకమంది న్యూస్‌రీడర్లకు ఆయనను గురువుగా భావించేవారు. 2011లో పదవీ విరమణ చేసేవరకు ఆయన వార్తలు చదివారు. అప్పట్లో మహాభారతం సీరియల్ దేశవ్యాప్తంగా దూరదర్శన్‌లో ఎంత ప్రాముఖ్యం సంపాదించుకుందో తెలుగులో శాంతిస్వరూప్ వార్తలు, వ్యాఖ్యలు కూడా అంతే ప్రాధాన్యాన్ని సంపాదించుకున్నాయనడంలో అతిశయోక్తి లేదు. వార్తలతో పాటు సమాచారం జాబులు, జవాబులు, ధర్మ సందేహాలు కార్యక్రమం.. ఇలా దేనినైనా ప్రేక్షకుల మదిలోకి ప్ర'శాంతం'గా చొచ్చుకుపోయేలా చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎ.పి.బి.జె.ఎ)లు సంతాపం వ్యక్తం చేశాయి. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసింది.

# ఈటీవీ రఘు మృతి

ఈటివీలో పనిచేస్తున్న రఘు బలవన్మరణం పాలయ్యారు. ఆయన హైదరాబాద్ ఈటివీలో పనిచేస్తున్నారు. గతంలో కర్నూలులో వార్త దినపత్రికలో విలేకరిగా పనిచేసేవారు. కర్నూలులోని ఫెడరేషన్ మిత్రులందరితో కలిసిపోయే రఘు ఆకస్మిక మరణం అందరినీ కలచివేసింది. ఆయన మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కర్నూలు జిల్లా శాఖ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తోంది. ఆయన అంత్యక్రియలు డోన్‌లో జరిగాయి. వార్తలో పనిచేసే కాలంలో కర్నూలులోని మద్దులేటి, గోరంట్లప్ప తదితరులందరితో కలిసి మెలసి ఉన్న విషయాన్ని వారు గుర్తుచేసుకున్నారు. రఘు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# మార్చి 11 ఫెడరేషన్ ఆందోళన కార్యక్రమ దృశ్యాలు



ఏలూరులో

కర్నూలులో





తెనాలిలో



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో మహిళా జర్నలిస్టులతో ఫెడరేషన్ నాయకులు




ఫెడరేషన్ పిలుపు మేరకు ఏలూరులో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రదర్శన చేసిన ఏలూరు జిల్లా కమిటీ



విశాఖపట్నంలో ఏప్రిల్ 7న జరిగిన ఉగాది సంబరాలకు హాజరైన అతిథులకు జ్ఞాపికలు బహూకరిస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు